

2 లో..

## ఉద్యోగాల కోసం వీఆర్ఏ వారసుల వినతి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 18 ఏప్రిల్ 2026 పేజీలు : 14



# మట్టి మాఫియా.. అడ్డూ అదుపూ లేని దోపిడీ!

నిబంధనలు తుంగలో తొక్కుతూ అక్రమ రవాణా

ఆదేశాలకే తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు

పగలు, రాత్రి గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు

చౌటుప్పల్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):

పంటలు పండాల్సిన సారవంతమైన భూములు మట్టి మాఫియా బారిన పడి గుల్లవుతున్నాయి. వ్యవసాయ భూముల్లోని పైపొర మట్టిని రియల్ ఎస్టేట్ వెంచర్లకు అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంపై పత్రికల్లో ఆధారాలతో కథనాలు వెలువడినా సంబంధిత అధికారుల్లో ఎలాంటి చలనం కనిపించడం లేదు.



2 లో..



## రైస్ మిల్లర్లు ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

7 లో..



2

## తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఎన్నిక..

సంగం బలోపేతానికి కృషి.. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విదంగా కృషి చేస్తాం..

## ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలి

వడగాల్పులపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వడగాల్పు లకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 1800425142, వాట్సాప్ నంబర్ 630595 1279 నంబర్ కు తెలియజేయవచ్చు

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ వెల్లడి



నల్గొండ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):

అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను తక్షణమే పడగాలపులపై జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. వడగాల్పుల పై శుక్రవారం అయన జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణ శాఖ ప్రకారం నల్గొండ జిల్లాలో ఏప్రిల్ నుండి జూన్ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ఈ వారంలోనే 41 నుండి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రాత్రి సమయాలలో ఆకాశం మబ్బులతో కమ్ముకొని ఉంటుందని చెప్పారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ...మిగతా 2లో

# తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఎన్నిక..

## సంగం బలోపేతానికి కృషి..

## సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విదంగా కృషి చేస్తాం..

**నల్గొండ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కుమ్మరి సంఘం ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం టి ఆర్ కె ఎస్ అధ్యక్షులు జయంత్ రావు, అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాష్ట్ర అసోసియేట్అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ, టి .కె.శ్రీనివాస్ మరియు రాష్ట్ర కార్యవర్గం అందరి సమక్షంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏడుకొండల వెంకటేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కుమ్మరి వర్గానికి చెందిన నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నడికుడ జయంత్ రావుమాట్లాడుతూ..రాష్ట్ర లో కుమ్మరి వృత్తి అభివృద్ధికి ఈ సంఘం కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. వృత్తి పరిరక్షణ, ఆధునిక సదుపాయాల కల్పన, యువతను ప్రోత్సహించడం వంటి అంశాలపై సంఘం దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు.అలాగే సంఘాన్ని బలోపేతం చేస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విదంగా



పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బండారు బిక్షపతి,సలహాదారులు రామచం ద్రయ్య, అశోక్ ఉపాధ్యక్షులు ఓదెల చందర్ రావు, కొత్తపల్లి బుచ్చన్న సాయిలు,వీరేశం,కార్యదర్శులు నాగపూర్ నగేష్ , రాధారపు బిక్షపతి, సహాయ కార్యదర్శులు జిల్లెల శంకరయ్య, కొత్తపల్లి జయసింహ ,రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య, ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే శ్యాం కుమార్ వృత్తి దారుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుండాల గోవర్ధన్ ,మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల ఉషారాణి, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఖమ్మం పాటి సత్యనారా యణ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య ,నిమ్మలూరి శ్రీనివాస్, కార్యనిర్వహక కార్యదర్శి చందూర్ బాబు, ఆవునూరిరామన్న, అన్నాజీపేట సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కోసం విఆర్ఎ వారసుల వినతి

**దేవరకొండ, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో మిగిలిన విఆర్ఎ (విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్) వారసులకు వెంటనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ విఆర్ఎ వారసులు దేవరకొండ ఆర్డీఓ, కొండమల్లేపల్లి ఎమ్మార్వోలకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం జారీ చేసిన 81, 85 జీవో ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు కల్పించి నియామక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే 30 నెలలు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో విఆర్ఎ వారసులు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న నియామక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో కొండమల్లేపల్లి విఆర్ఎ వారసుల మండల అధ్యక్షుడు బొడ్డు రామకృష్ణ, కాటి నగేష్, కాటి జానీ, వెంకటేష్ పాల్గొన్నారు.

# మట్టి మాఫియా.. అడ్డూ అదుపూ లేని దోపిడీ!

## నిబంధనలు తుంగలో తొక్కుతూ అక్రమ రవాణా

## ఆదేశాలకే తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు

## పగలు, రాత్రి గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**

పంటలు పండాల్సిన సారవంతమైన భూములు మట్టి మాఫియా బారిన పడి గుల్లవుతున్నాయి. వ్యవసాయ భూముల్లోని పైపొర



మట్టిని రియల్ ఎస్టేట్ వెంచర్లకు అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంపై పత్రికల్లో ఆధారాలతో కథనాలు వెలువడినా సంబంధిత అధికారుల్లో ఎలాంటి చలనం కనిపించడం లేదు.

**కళ్లు మూసుకున్న యంత్రాంగం**

నిబంధనల ప్రకారం మట్టిని తరలించాలంటే మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ అవేవీ లేకుండానే రాత్రింబవళ్లు జేసీబీలతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. వందలాది టిప్పర్ల ద్వారా మట్టి తరలింపులు సాగుతున్నప్పటికీ ఒక్క వాహనాన్ని కూడా సీజ్ చేసిన దాఖలాలు లేవు.

**ఆదేశాలకే తూట్లు పొడుస్తున్న మాఫియా**

పత్రికల్లో కథనాలు వెలువడిన తరువాత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మట్టి మాఫియా వాటిని ఏమాత్రం లెక్కచేయడం లేదు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ తవ్వకాలు, రవాణా



యథేచ్ఛగా కొనసాగుతోంది. దీంతో అధికారుల ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు**

పగలు మాత్రమే కాకుండా రాత్రి వేళల్లో కూడా మట్టి మాఫియా గుట్టుచప్పుడు కాకుండా తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. చీకటి వేళలను ఆసరాగా చేసుకుని యంత్రాలతో భూములను తవ్వి, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ అక్రమాలు మరింత విస్తరిస్తున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**– ఇప్పటికైనా మేల్కొనేనా..?**

నేలతల్లిని దోచుకుంటున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, లేదంటే ఆందోళనలు తప్పవని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి కూలీలు, రవాణా రంగంలో పనిచేసే డ్రైవర్లు, మున్సిపల్ సానిటరీ వర్కర్లు, అలాగే పశువులు, పక్షులు అడవులలో ఉండే మృగాలు అధిక ఉష్ణోగ్రతల ప్రభావానికి గురయ్యే ఆస్కారం ఉన్నట్లు తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడగాల్పులపై మున్సిపల్, గ్రామస్థాయిలో ఇదివరకే కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీలు గ్రామాలలోని ప్రజలు వడదెబ్బ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఎవరు బయట తిరుగువద్దని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, తలపై టోపీ ధరించాలని, నీళ్ల బాటిల్ ,ఓఆర్ ఎస్ పాకెట్లు వెంట ఉంచుకోవాలని, అలాగే అన్ని అంగన్వాడీ కేంద్రాలు,పీహెచ్ సి కేంద్రాలలో తగినన్ని ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని అన్నారు. ప్రతి గ్రామంలో అలాగే పట్టణాలలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా చలివేంద్రాలు పెట్టించాలన్నారు. గ్రామ స్థాయిలో పనిచేసే విలేజ్ శానిటేషన్ కమిటీ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈనెల 18న గ్రామస్థాయిలో వడగాల్పుల పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని, వడదెబ్బ సోకితే ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలని, వడదెబ్బకు గురైనప్పుడు చేయవలసిన, చేయని కూడని వాటిపై అవగాహన కల్పించాలని చెప్పారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా చేయవలసిన, చేయకూడని వాటిపై సమాచారం రూపొందించాలని, వడగాల్పు పులపై ఆర్డీవోలు, తహసిల్దారులు ప్రతిరోజు నివేదిక పంపించాలని, అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవించకుండా చుట్టుపక్కల గ్రామపంచాయతీలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో ఉన్న పశువుల తొట్లను ఉపయోగంలోకి తీసుకురావాలని, అధిక లోడు కారణంగా ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ముందే అప్రమత్తంగా ఉండాలని, అన్ని అత్యవసర శాఖలు అందుబాటులో ఉండాలని, ప్రత్యేకించి కార్మిక శాఖ ద్వారా కూలీలు పనిచేసే చోట అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ప్రజలకు వడగాల్పులపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి వడదెబ్బకు గురి కాకుండా చూడాలన్నారు. పత్రికలు, చానళ్లు, సోషల్ మీడియాలో వడ్డదేబ్బపై విస్తృత ప్రచారం కల్పించాలని, అలాగే ప్రజలు వేసవిలో నూనె ఎక్కువగా ఉండే వస్తువులను, వేపుళ్లను తినకుండా సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలని, వదులు దుస్తులు, కాటన్ దుస్తులు వేసుకోవాలని, జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూడా అవసరమైన ఓ ఆర్ ఎస్ పాకెట్లు, తాగునీరువంటివి ఏర్పాటు చేయాలన్నారు. వడగాల్పులకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251422 లేదా వాట్సాప్ నంబర్ 6305951279 కు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఓపి ఎమ్మెస్ ఎంట్రీస్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా ప్రయాణించండి: సర్పంచ్ రామ్ సింగ్ నాయక్



**దేవరకొండ,ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి):**

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలో నేటి నుంచి "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" నిబంధనను అమలు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించడం ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా హెల్మెట్ లేకుండా వెళ్తున్న వాహనదారులకు సర్పంచ్ స్వయంగా హెల్మెట్లు అందజేశారు. "హెల్మెట్ లేకుండా మా గ్రామానికి రాకండి, అలాగే హెల్మెట్ లేకుండా గ్రామం నుంచి వెళ్లకండి" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, జగదీష్, అంగన్వాడీ టీచర్ కమిలి, లచ్చి, బుజ్జి, కలమ్మ, ఆశ కార్యకర్త ధనమ్మతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి**

**కోదాడ ఆర్డీవో ఆఫీస్ వద్ద తెలంగాణ ఉద్యోగుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నిరసన**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జంట కార్యాచరణ సమితి (టి జి ఈ జె ఏ సి) కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఎదుట టీఎన్జీవో అధ్యక్షుడు గడ్డం చిరంజీవి ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 2వ పీఆర్సీ ని తక్షణమే అమలు చేయాలని, సిపిఎస్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేసి ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం చిరంజీవి, తీగల నరేష్, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, బంధం వెంకటేశ్వర్లు, ఆర్సి రెడ్డి,రామ నరసయ్య, బడుగుల సైదులు, పాండురంగాచారి, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

## తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్

**భువనగిరి,17(ప్రజాజ్యోతి**

)దీర్ఘకాలికంగా పెండింగ్‌లో,ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్క రించాలని, కోరుతూతెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ యాదాద్రి భువనగిరి,జిల్లా కమిటీ, ఆధ్వర్యంలో,ఆర్డీఓ కృష్ణ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు పి,రాధ మాట్లాడుతు రాష్ట్రంలో,ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘ కాలికంగా, అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు,పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా,ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం,అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేసారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్క రించాలని,న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని అన్నారు. అదే విధంగా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు

అమలు చేయాలనీ అన్నారు. ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైనఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్,విధానాన్ని పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్,1వ తేదీకి ముందు నియామకమైన,ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి.

పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్



సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చేందుకు,ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ కృష్ణ రెడ్డి,మాట్లాడుతు ఇట్టి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) నాయకులు పి,రాధ తహసిల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఆర్,ఉమా టీపీ యు ఎస్ జిల్లా అధ్యక్షురాలు,కె,శ్రీధర్ తపస్,స్టేట్ కన్వీనర్,పి ఇందుమతి తపస్,భువనగిరి పట్టణ అధ్యక్షురాలు,వనం వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు,పి,రవి కుమార్ తహసిల్దార్స్ అసోసియేషన్ జిల్లా,అధ్యక్షులు,ముఖ్య నాయకులు కోట్ల కళ్యాణ్ లోకేందర్ రెడ్డి,సైదా సాహెబ్, ప్రణయ్,మరియు గుర్రాల బాలకృష్ణ రాష్ట్ర కోశాధికారి జి పి ఓ ఎస్ అసోసియేషన్, కె,శ్రీనివాస్ జిపి ఓ అసోసి యేషన్ జిల్లా అధ్య క్షులు,బి కల్పన,టీ జి,ఆర్ ఎస్ నాయకులు ఇస్తారీ,మల్లేష్ శ్యామలత,ఝాన్సీ సరస్వతి పాండు,వివేకా అనిల్ నవీన్ భాను,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ విద్యే మెరుగైనది: సర్పంచ్ రాంసింగ్ నాయక్

**దేవరకొండ,ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి):**

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలోని కొర్రతండాలో నేడు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు



పంపించాలనే ఆలోచనను మానుకోవాలని సూచించారు. మన ఊరి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, జగదీష్, వార్డు సభ్యులు లక్ష్మీ ప్రశాంత్, సునీత బద్దు, అంగన్వాడీ టీచర్ కొర్ర బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోదాడలో హిందూ సమ్మేళనం

## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి):**

నేడు కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో సాయంత్రం వేళలో నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బలుసుపాడు గురుధాం ఆశ్రమ స్థాపకులు గెంటేల వెంకటరమణ, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి సునీత రెడ్డి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సహకార్యవాహ ఎర్ర నర్సింగ్ లతో పాటు మరెందరో వక్తలు రానున్నారని తెలిపారు. స్వామీజీ అనుగ్రహ భాషణం, హనుమాన్ చాలీసా పారాయణం, వక్తల ప్రసంగం సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని హిందూ ధర్మ రక్షణ మరియు సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ హిందూ సమ్మేళనంలో భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల రంగారావు, కొత్త రామారావు, బసోవ్జు పుల్లయ్య చారి, కాజులూరి రామకృష్ణ, అక్కిరాజు యశ్వంత్, రణబోతు వెంకటరెడ్డి, సంఘపు సాయికిరణ్, చల్లా లక్ష్మీనారాయణ, గోధుమల హనుమాచారి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జండా ఎగరవేస్తాం

## 2029లో ఆలేరులో జెండా ఎగరడం ఖాయం

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న

**ఆలేరు ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**



గ్రామ గ్రామాన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎగురవేస్తామని 2029లో ఆలేరులో అసెంబ్లీ స్థానం గెలవడానికి



సిద్ధంగా ఉందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికారి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఇటీవల వచ్చిన జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో బీసీల సంఖ్య అధికంగా ఉందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు అంతా ఏకమై తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులను గెలిపిస్తారన్నారు. బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారు అన్నారు. బీసీలు అధికారంలోకి రావాలంటే బీసీలు బాధలు పోవాలంటే వారి బతుకులు మారాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావాలన్నారు. జూన్ రెండవ తేదీన తెలంగాణ రాజ్యాధికారి పార్టీ తరపున పాదయాత్ర రాష్ట్ర మొత్తం చేయబోతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నర్సింలు, జనగాం జిల్లా అధ్యక్షులు సదానందం, ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి ఉషా కీర్తి, ఆలేరు పట్టణ అధ్యక్షులు రవి , పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని వినతి



మర్రిగూడ, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ):టీజీ జెఏసి పిలుపుమేరకు మర్రిగూడ తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్ కు ప్రభుత్వ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, పిఆర్సి వెంటనే ప్రకటించాలని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని సిపిఎస్ రద్దు చేయాలని డిఏలు వెంటనే విడుదల చేయాలని ప్రకటించిన హెల్త్ కార్డులు ఇష్యూ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు పొనుగోటి రవీందర్రావు, తపస్ మర్రిగూడ మండల అధ్యక్షులు రమణ, కార్యదర్శి బండారి శ్రీశైలం, ట్రెజరర్ దేవులపల్లి ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ కోఆర్డినేటర్ జమలాపురం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల నల్ల బ్యాడ్జిలతో నిరసన

## మండల తాసిల్దార్ కు వినతి అందజేత

**ఆలేరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఆలేరు తాసిల్దార్ కార్యాలయం ముందు భోజనం వీరమందో నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఐదు డిఏలు బకాయిలు ఉన్నట్లుగా తెలియజేశారు. రెండవ పిఆర్సి అమలు చేయాలని ఎంప్లాయిస్ హెల్త్ కార్స్ అన్ని కార్పోరేట్ హాస్పిటల్లో నగదు లేకుండా చెల్లుబాటు



కావాలని నినాదిస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు పెన్షనర్లు పలు సమస్యలతో కూడిన మెమోరండం ను తాసిల్దార్ ఆంజనేయులుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మ కంటి బాలరాజు, టిఆర్టియు రాష్ట్ర నాయకులు రాములు, మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు సయ్యద్, మండల పిఆర్టియు అధ్యక్షులు దశమంత రెడ్డి, చూడరా వెంకటేష్ హరికృష్ణ నాగయ్య వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల పెండింగ్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

**ఆలేరు ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసి చైర్మన్ లచ్చిరెడ్డి నాయకత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్ల పెండింగ్ పి ఆర్ సి డి ఏ లు మరియు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఉద్యోగ సంఘ నాయకులు శుక్రవారం ఆలేరు తాసిల్దార్ ఆంజనేయులు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఉపేందర్, ఆర్ఐ పూర్ణచంద్రరావు, భద్రయ్య సీనియర్



అసిస్టెంట్ రాంప్రసాద్, జిపిఓ లు వెంకట్ నర్సింహారెడ్డి, శ్రీనివాస్, అమ్మద్, యాదయ్య, స్వామి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఏఎస్ఓ మల్లేష్, జూనియర్ సహాయకులు సతీష్ కుమార్, జేఏ మల్లేష్ ఆపరేటర్ నందరాజు, రికార్డు అసిస్టెంట్ రాజశేఖర్, అటెండర్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు రామచంద్రారెడ్డి .. ఓబిసి మండల అధ్యక్షులు మధు

**ఆలేరు ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి**

నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడుకుంటే ఆలేరు నియోజకవర్గం లో నువ్వు తిరగలేవని కల్లూరు రామచంద్రారెడ్డి తస్మాత్ జాగ్రత్త అని ఓబీసీ మండల అధ్యక్షులు బందారపు మధు సవాల్ విసిరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పూటకో పార్టీ మారే నువ్వు ఆలేరు ఎమ్మెల్యే మీద మాట్లాడడం ఎంతవరకు నిజమని



హెచ్చరించారు. ఇప్పటికైనా ఒక బీసీ నాయకులు మీద మాట్లాడేటప్పుడు ఆచి తూచి మాట్లాడాలి అని అన్నారు. వార్డు మెంబరు సర్పంచి కూడా గెలవలేని నువ్వు ఎమ్మెల్యేని ప్రశ్నించే స్థాయి కి ఎదుగుతావు అని ఎట్లా అనుకుంటావు అని అన్నారు.

# తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**బుగ్గ నవీన్, కాంగ్రెస్ నాయకులు**

**ఆలేరు ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజానీకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు అవుతున్న బీజేపీ తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తూ, ఎప్పటికప్పుడు హేళన చేస్తుందని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విభజన అంశం భారత్, పాకిస్థాన్ తో పోల్చడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు.తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు, మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొని, 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే అమరవీరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసిన సోనియా గాంధీ గారి నాయకత్వంలోని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. పార్లమెంట్ సాక్షిగా అమరవీరుల త్యాగాలను హేళన చేస్తూ, సబ్బండవర్గాల తెలంగాణ ప్రజలను అవమానిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరుమీదప కపోగా కొందరు సమర్థించం తెలంగాణ పట్ల వారికి ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుంది అన్నారు.



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు బీజేపీలో ఎంపీలు అయినంత మాత్రాన అమరుల త్యాగాలను మరిచారా అని ప్రశ్నించారు. తేజస్వి సూర్య మరియు బీజేపీ పార్టీ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తేజస్వి సూర్యను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ జె ఎ సి ఆధ్వర్యంలో ధర్నా

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):**

పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించా లంటూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు పెద్ద ఎత్తున ధర్నా శుక్రవారం నాడు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు తమ న్యాయమైన కోరికల సాధనలో పోరాట కార్యక్రమంలో భాగంగా నేడు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు.సుమారు 500 పైగా ఉద్యోగులు పెన్షనర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టిజాక్ చైర్మన్ సైదులు, టాప్రా నాయకులు గర్దాస్ సత్యనారాయణ, టీఎస్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి అదేవిధంగా టిఆర్టి నాయకులు పిఎన్జిఓ నాయకులు మాట్లాడుతూరాష్ట్రంలోని 15 లక్షల 25 వేల మంది ఉద్యోగులు,206 సంఘాలకుసంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెలిచిన అధికారుల ఉపాధ్యాయుల సంఘాల స్థాయి సమావేశంప్రకారం కోరికల సాధనకై దశల వారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా పిఆర్సి కమిషన్ రిపోర్ట్ ను తెప్పించుకొని జూన్ 2లోపు అమలు చేయాలని ప్రభుత్వం పెండింగ్ బిల్లు కొరకు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ అవి సరిపోవడం లేదని దాన్ని 13 వేలకు కోట్లకు పెంచాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉప కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు వెంటనే అమలు చేయాలని కొత్త ఈహెచ్ఎస్ స్కీం విధివిధానాలను వెంటనే రూపొందించి మే ఒకటో తేదీన ఉద్యోగులకు పెన్షనర్లకు






అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రామ్ రెడ్డి, మధుసూదనాచారి, సత్యనారాయణరావు, రమణారెడ్డి,కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# 'గోల్డెన్ అవర్' లో సిపిఆర్ చేసి ప్రాణదాతలు అవ్వండి..!

### సురక్షితమైన ప్రయాణం తో క్షేమంగా ఇళ్లు చేరండి

### – జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఉండాలి

### –ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):**

అనుకోకుండా జరిగే రోడ్డు ప్రమాదాలలో గాయపడి అపస్మారక



స్థితిలో ఉన్న వ్యక్తులకు సిపిఆర్ చేసి ప్రాణాలు రక్షించడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏ ఆర్ సి ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్– అలైవ్ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్థానిక డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తో కలిసి ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించటం ప్రాణ రక్షణ కవచాలుగా ఉపయోగపడతాయన్నారు. బైక్ పై వెళ్లేవారు డ్రైవింగ్ చేసేవారితో పాటు వెనక కూర్చున్న వారు హెల్మెట్ ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపటం, అజాగ్రత్తగా,అతి వేగంగా నడపకూడదన్నారు. ప్రయాణంలో జరిగే చిన్న పొరపాటు వలన ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ ఏడాదిలో జిల్లాలో ఇప్పటికే రోడ్డు ప్రమాదాలలో 350మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. అందులో ఎక్కువ శాతం హెల్మెట్ లేకనే మరణాల సంభవించాయన్నారు. హెల్మెట్ ధరించడం






పై ఇప్పటికే అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని, ఇకపై హెల్మెట్ లేని వారి పై కచ్చితంగా కేసులు నమోదు చేస్తామన్నారు. ముందుగా గోల్డెన్ అవర్ లో సిపిఆర్ పై ప్రముఖ కార్డియాక్ ఫిజీషియన్ డాక్టర్ మహేష్ సిపిఆర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వారిని వదిలేయకుండా సమీపంలో ఉన్నవారు ముందుగా 100,108 నెంబర్లకు సమాచారం ఇవ్వడంతో పాటు, గుండెపై బలంగా, వేగంగా నొక్కుతూ తిరిగి ఊపిరి అందించేందుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత,ప్రమాదాల నివారణ పై పోలీసులతో సహకారం అందించా లన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సహాయం చేస్తే కేసుల్లో తమ పేరు చేరుస్తారని చాలామంది భయాందోళనలలో ఉంటున్నారని, దానిపై పోలీసులు అవగాహన కల్పించాలన్నారు. మిర్యాలగూడలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా హైవే పక్కన ఉన్న వైన్సులు తొలగించేందుకు ఉన్నతాధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటికే తమ ఫౌండేషన్ ద్వారా 23 వేల హెల్మెట్లు నియోజకవర్గంలో పంపిణీ చేశామని, త్వరలోనే మరిన్ని హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ రంగయ్య, ఆర్టీసీ డిఎం, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్, బాబి, గందేరాము, సి ఐ లు నాగభూషణరావు, జె. సోమ నరసయ్య, పి నాగ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్య రక్షణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.. నగరపాలక సంస్థ కమిషనర్.

### హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలి.

### మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అవసరం లేకుండా బయటకు వెళ్లద్దు..

### నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, ఫలరసాలు తీసుకోవాలి..

### చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి..

### లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి..

### నల్గొండ నగరపాలక సంస్థ కమిషనర్ బి. శరత్ చంద్ర

**నల్లగొండ టౌన్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

వేసవి కాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు నల్గొండ నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నల్గొండ కలెక్టరేట్ లో జిల్లా స్థాయి హీట్ వేవ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినదని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా వేడి తరంగాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు తక్షణ స్పందన



అందించబడుతుందని పేర్కొన్నారు. టోల్ ఫ్రీ నంబర్: 18004251422, వాట్సాప్ నంబర్: 6305951279

ఈ కంట్రోల్ రూమ్ ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు అధికారులు, సానిటరీ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పై నంబర్లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో తాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందని, అవసరమైన ప్రదేశాలలో శీతల నీటి పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద తాత్కాలిక నీడ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పేదవర్గాల కోసం తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడజరిగిందని, వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా పై కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించి సేవలు పొందాలని కమిషనర్ ప్రజలను కోరారు. ప్రజలందరూ జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ప్రజలకు బిజెపి పార్టీ క్షమాపణ చెప్పాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

**నల్లగొండ ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి)**

పార్లమెంట్లో ఆంధ్ర తెలంగాణ విభజన ను పాకిస్తాన్ భారత్ దేశ విభజనగా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. పార్లమెంట్లో డిలిమిటేషన్ మీద చర్చ సందర్భంగా బిజెపి పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య మాట్లాడుతూ.. ఆంధ్ర తెలంగాణ విభజన పాకిస్తాన్ భారత విభజనగా విద్వేషపూర వ్యాఖ్యలు చేసి తెలంగాణపై బీజేపీ పార్టీ అక్కస్సు వెళ్లగక్కారు. బాధ్యతగల పార్లమెంట్ సభ్యులు అయ్యుండి తెలంగాణ పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన సూర్య వాక్యాలు పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలి. తెలంగాణ రాష్ట్రం అనేకమంది విద్యార్థి, నిరుద్యోగుల ప్రాణ త్యాగంతో ఏర్పాటు కావడం జరిగింది. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు వెంటనే అమలు చేయాలి. డిలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం పై ఉంది. తెలంగాణ పై కారు కూతలు కూస్తే ఊరుకునేది లేదన్నారు. వెంటనే బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, నాగయ్య, శివ, సాయి, మహేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# నల్గొండ మహిళా డిగ్రీ కళాశాల లో నల్ల బ్యాడ్జీలతో నిరసన..



**నల్లగొండ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి )**

టి . జి.ఈ.జె.ఏ.సి రాష్ట్ర కార్యవర్గం లో తీసుకున్న నిర్ణయం మేరకు జేఏసీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం, తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ లో ఉద్యోగులు ,అధ్యాపకులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ..తెలంగాణ రెండవ పిఆర్సి శివ శంకర్ కమిటీ నుంచి తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో అమలుచేయాలి. ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి. 13 వేల కోట్ల పైచిలుకు ఉన్న ఉద్యోగుల మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సి పి ఎస్ రద్దుచేసి, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేసారు.

# తాటిచెట్టు నుంచి జారి పడి గీత కార్మికుడు తీవ్ర గాయాలు

**ఆలేరు ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గడ్డం యాదగిరి గౌడ్ శుక్రవారం ఉదయం తాటిచెట్టు ఎక్కి గొలకు మేర వేస్తుండగా ప్రమాదవశాత్తు మొకు జారి చెట్టుపై నుంచి కింద పడిపోయాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన యాదగిరి గౌడ్‌ను వెంటనే భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని సూచించడంతో కుటుంబ సభ్యులు ఆయనను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.

# తూతు మంత్రంగా కుల గణన ప్రక్రియ

**ఆలేరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**




గతంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగనను తూతూ మంత్రంగా వ్యవహరించారాని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కోలనుపాక గ్రామంలోని శ్రీ ఆది జాంబవ మాదిగమటం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి హాజరై విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో అతి ఏక్కువ జనాభా గల మాదిగలను తక్కువ లెక్కలు చూపించి మా మాదిగలకు ఎమ్మెల్యే సీట్లు పార్లమెంటు సీట్లు రాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.

# రైస్ మిల్లర్లు ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి.

## కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ధాన్యన్ని వెంటనే దించుకోవాలి..

## కేంద్రాలలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నది..

## మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి పూర్తి సహకారం అందించాలి..

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి)

రబీ ధాన్యం అన్ లోడ్ ను రైస్ మిల్లర్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం అయన తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేకరణ కు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.
కొనుగోలు కేంద్రాలకు రబీ ధాన్యం పెద్ద ఎత్తున వస్తున్నందున రైస్ మిల్లర్లు జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే అన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వివిధ కారణాలతో మిల్లుల వద్ద లారీలు అన్లోడ్ కాకుండా నిలిచిపోకూడదన్నారు.
రబీ ధాన్యం సేకరణలో మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి వారికున్న పూర్తి సామర్థ్యంతో వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు అన్లోడ్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, మరో 15 రోజుల్లో మరో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున మిల్లర్లు పూర్తి సామర్థ్యంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తాలు, లారీలు తదితర కారణాలతో ఎలాంటి కొర్రీలు విధించకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి నోటిఫైడ్ లారీలను ఏర్పాటు చేయమని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను ఆదేశించారు. ఈ విషయంలో మిల్లర్లతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు పూర్తిస్థాయిలో లారీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, బ్యాంకు గ్యారెంటీ, మిల్లర్ అగ్రిమెంటు సమర్పించని మిల్లర్లు తక్షణమే ఇవ్వాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించవద్దని ఆయన తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తడవకుండా, పాడవకుండా ముందుగానే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం లోడింగ్ లో ఒకే వెరైటీని మాత్రమే లోడ్ చేసి పంపించాలని, "ఏ" గ్రేడ్ ధాన్యంతో కామన్ వెరైటీలు కలిపి పంపించకూడదని చెప్పారు. ఇప్పటివరకు ఆయా మిల్లుల వారిగా దిగుమతి చేసుకున్న ధాన్యం వివరాలపై నివేదిక ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని చెప్పారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, రబీ ధాన్యం సేకరణ పై మిల్లర్లకు పలు సూచనలు చేశారు. పౌరసరఫరాల జిల్లా అధికారులు వెంకటేశం, రామ్ పతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్ ,జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం

## పోలీస్ స్టేషన్లో ఆడ్రైవ్ ఆలైవ్ కార్యక్రమం

ఆలేరు ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి

ప్రమాదాల నివారణ పోలీసు యంత్రాంగం ప్రధాన లక్ష్యమని మోటకొండూరు ఎస్సై డి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షన్ సు యాదవ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో సిబ్బంది ఆధ్వర్యంలో ఆడ్రైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైమింగ్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ఎమర్జెన్సీ స్పందన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించాలన్నారు. బాధితులకు ధైర్యం చెప్పి తక్షణ ప్రధమ చికిత్స అందించాలని కోరారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం సమీప పెద్ద ఆసుపత్రులకు తరలించాలన్నారు. తలకు లేదా గుండెకు గాయాలు తగిలిన సందర్భాల్లో సిపిఆర్ విధానపై ప్రాక్టికల్గా వివరించారు. ఈ




కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ విజయ్, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు షబా ప్రిన్సిపాల్ ఎఫ్,ఏ,సి, గా నియామకం

నార్కట్ పల్లి, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా శ్రీమతి ఎం. శిబా నల్గొండ ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి నియామకమయ్యారు. శుక్రవారం కాలేజీకి విచ్చేసిన సందర్భంగా లెక్చరర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు రేఖా నందు , ఉపేందర్,మేరీ, పద్మ, విశ్రాంత ప్రిన్సిపల్ టి సుధారాణి మరియు అధ్యాపకులు హేమల, వేణుగోపాల్, నడింపల్లి



వెంకటేశ్వర్లు, వెంకటేశ్, అంజిబాబు, మమత, విజయ్ కుమార్, బేబీ, సంతోష్ రాణి, రాములు, లక్ష్మి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల నిరసన ప్రదర్శన

చింతలపాలెం, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికుల వేదిక (టిజిఈజేఏసీ) ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు అమలయ్యేది ఎప్పుడు, ఉద్యోగుల కష్టాలు తీరేది ఎప్పుడు అంటూ ప్రశ్నించారు. పీఆర్సీ అమలు, ఫిట్మెంట్ పెంపు, పెండింగ్ సమస్యల పరిష్కారం, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు వంటి కీలక డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే



భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆత్రేయ, రిటైర్డ్ ఆర్ఐ వాసు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పెరుగన్నం పంపిణీ మంచి కార్యక్రమం - ఎస్పీ శరత్ చంద్ర పవార్

మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):

మండుతున్న ఎండలకు ఉపశమనంగా నిత్యం వేలాది మందికి పెరుగన్నం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం అరైవ్ -అలైవ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మిర్యాలగూడ పట్టణానికి వచ్చిన ఎస్పీ అనంతరం మిర్యాలగూడ పట్టణంలో మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తో కలిసి వడ్డించారు. వివిధ పనులపై మిర్యాలగూడ పట్టణానికి వచ్చే వేలాదిమంది కి వేసవి తాపాన్ని తగ్గించి, ఆకలిని తీర్చే పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయటం పట్ల ఎమ్మెల్యేను,బిఎల్ఆర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కె.




రాజశేఖర్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్,నూకల వేణు గోపాల్ రెడ్డి,దేశిడి శేఖర్ రెడ్డి, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# సాహసోపేత చేజింగ్‌తో రేషన్ బియ్యం పట్టుకున్న ఎస్ఐ అజ్మీర్ రమేష్

## పారిపోతున్న వాహనాన్ని వెంబడించి 8 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం ఇద్దరు అరెస్ట్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ అజ్మీర్ రమేష్ సాహసోపేతంగా వ్యవహరించి అక్రమ రేషన్ బియ్యం రవాణాను అడ్డుకున్నారు. తన సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో అప్రమత్తత, ధైర్యసాహసాలు ప్రదర్శిస్తూ నిందితులను పట్టుకోవడం విశేషంగా నిలిచింది. ఈరోజు (17.04.2026) ఎస్ఐ అజ్మీర్ రమేష్ గారు తన పోలీసు సిబ్బందితో కలిసి కోల్ ముంతల్ పహాడ్ గేట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన టవేరా వాహనం (టీజీ 12 జూ 2982)ను ఆపేందుకు ప్రయత్నించగా, డ్రైవర్ వాహనాన్ని వేగంగా నడిపిస్తూ అక్కడి నుంచి తప్పించుకునేందుకు యత్నించాడు. అయితే ఎస్ఐ అజ్మీర్ రమేష్ వెంటనే స్పందించి సిబ్బందితో కలిసి వాహనాన్ని చేజింగ్ చేశారు. కొంతదూరం వెంబడించిన తరువాత వాహనాన్ని అడ్డగించి పట్టుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో సుమారు 8 క్వింటాళ్లకు పైగా ఉన్న 18 రేషన్ బియ్యం బస్తాలు బయటపడ్డాయి. వాహనంలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, వారు నేనవత్ గోపాల్ (తండ్రి బిచ్చా, పల్లి చెల్క తండా, కడ్తల్ మండలం) మరియు జర్పుల కుమార్ (తండ్రి జానీ, వయసు 23 సంవత్సరాలు)గా గుర్తించారు. దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాల్లోని గ్రామాల నుంచి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల వద్ద తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, చారకొండ ప్రాంతంలో అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు నిందితులు అంగీకరించారు. ఎస్ఐ అజ్మీర్ రమేష్ చాకచక్యంగా వ్యవహరించి సాహసోపేతంగా చేజింగ్ చేసి నిందితులను పట్టుకోవడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించే ప్రయత్నాలను సమయానికి



అడ్డుకోవడం ద్వారా పోలీసుల కర్తవ్య నిబద్ధత మరోసారి రుజువైంది. ఈ ఘటనపై నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ రవాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అజ్మీర్ రమేష్ హెచ్చరించారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలు లేదా విక్రయాలపై సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ అజ్మీర్ రమేష్ గారు కోరారు. ప్రజల సహకారం ఉంటే ఇలాంటి నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కూలీల లకు ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత



నార్కట్ పల్లి, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి): మండుటెండలో ఉపాధి హామీ పనులు నిర్వర్తిస్తున్న కూలీల ఆరోగ్య దృష్ట్యా అక్కినపల్లి గ్రామ సర్పంచ్ నవ్య రాజు యాదవ్ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మంచినీటి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అక్కినపల్లి సత్యనారాయణ, మిడిదొడ్డి లింగస్వామి, శివశంకర్, మంద నరేష్, పాల్గొన్నారు.

# మహిళా బిల్లులో ఓబీసీ కోటా తేల్చాల్సిందే

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు

**కోదాడ టౌన్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**

పార్లమెంటు ఉభయ సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అందులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటాను కేటాయించాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు సంఘం నాయకులు ఢిల్లీకి తరలివెళ్లారు. తెలంగాణ బీసీ సంఘాల కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి మున్నూరు కాపు సంఘం ప్రతినిధుల బృందం 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి పయనమైంది. కోదాడ నుంచి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు తరలి వెళ్లి ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు కల్పిస్తున్న 33 శాతం రిజర్వేషన్లను తాము స్వాగతిస్తున్నామని, అయితే అందులో ఓబీసీ వర్గాలకు చెందిన మహిళల వాటా ఎంతో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు సబ్-కోటా కేటాయించకుండా బిల్లును ఆమోదించడం వల్ల వెనుకబడిన వర్గాల మహిళలకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన



వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం జరగాలంటే ఓబీసీ రిజర్వేషన్ల శాతంపై స్పష్టమైన ప్రకటన వచ్చిన తర్వాతే బిల్లును చట్టంగా మార్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీ పయనమైన వారిలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి కీలక నాయకులు, మహిళా ప్రతినిధులు ఉన్నారు. ఈ పోరాటం కేవలం రిజర్వేషన్ల కోసమే కాదని, బీసీల రాజకీయ ఉనికిని చాటుకోవడానికేనని వారు స్పష్టం చేశారు.

# నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు

నాంపల్లి, ఏప్రిల్,17(ప్రజా జ్యోతి):మునుగోడు నియోజకవర్గం పరిధిలోని కొన్ని మండలాల్లో మధ్యవర్తులు రైతులను మోసం చేసి పత్తి విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అందుతుందని మునుగోడు నియోజకవర్గ వ్యవసాయ సహాయ సంచాలకులు బి. వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం నాంపల్లిలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలు వాడటంతో మొలక శాతం తక్కువ ఉంటుంది. మొక్కలు సరిగా పెరగవు. దిగుబడి చాలా తక్కువ ఉంటుంది. దీంతో రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

కుదరకు విత్తనాలు ఇస్తామని చెప్పి మిత్రులను నమ్మవద్దు. బ్రాండ్ పేరు చెప్పి నకిలీ ప్యాకెట్లు బట్ట సంచుల్లో విత్తనాలు అమ్మేవారిని జాగ్రత్తగా గమనించాలి. లైసెన్స్ లేని డీలర్ల నుండి విత్తనాలు కొనుగోలు చేయకూడదు.

రైతులు తప్పనిసరిగా చేయవలసినవి

కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకెట్ ను సీజన్ పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలి. బిల్లు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. అధికారికంగా అనుమతి పొందిన లైసెన్స్ దుకాణాల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. నకిలీ విత్తనాలు విక్రయం చట్ట విరుద్ధం అన్నారు. విత్తనాల ప్యాకెట్ పై ఉన్న వివరాలు పరిశీలించాలి. ప్రభుత్వం సూచించిన ధృవీకరించబడిన పత్తి రకాలు మాత్రమే వాడాలి. బీటీ కాటన్ విత్తన ప్యాకెట్లపై రిజిస్ట్రేషన్ నెంబర్లు మరియు క్యూఆర్ కోడ్ ని గమనించాలన్నారు.

చట్టపరమైన చర్యలు

నకిలీ లేదా అనుమతి లేని పత్తి విత్తనాలు విక్రయం చట్ట విరుద్ధం. ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై పోలీసు కేసులు నమోదు చేయబడతాయి. కనీసం మూడేళ్లు జైలు శిక్ష విధించబడుతుంది.

సమాచారం ఇవ్వండి

మీ గ్రామంలో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని అన్నారు.

రైతులారా మోసపోవద్దు- నాణ్యమైన విత్తనాలు వాడి మంచి దిగుబడి సాధించండి...

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండండి- మీ జాగ్రత్త మీ రక్షణ.. అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండారు శివ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భువనగిరి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి న్యూస్)**

తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (టీజీ ఈఏసి) పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ,





ఉద్యోగులకు 2023 నుండి రావలసిన రెండవ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పెన్షన్ బెనిఫిట్స్‌ను ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ బెనిఫిట్స్ అందక రాష్ట్రంలో ఇప్పటికే పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా సర్వీసులో ఉన్న ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మరోవైపు ఉద్యోగులకు హామీ ఇచ్చిన హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, కొత్త పెన్షన్ విధానం (సిపి ఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వానికి తమ ఆవేదనను తెలియజేశారు.

# బాతులు కాసేందుకు బాల్యాన్ని బుగ్గి చేస్తున్నారు...!

## 70 వేలకు వినుకొండ కు చెందిన చిన్నారిని కొనుగోలు...?

## మరో 15 మంది చిన్నారులను భిక్షాటన కోసం ముఠా లకు విక్రయించారంటూ ఆరోపణలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):**

వెట్టి చాకిరి నుండి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ... హ్యూమన్ ట్రాకింగ్ ముఠాల ఆగడాలు ఆగటం లేదు. అమాయకుల ఆర్థిక అవసరాలను సొమ్ము చేసుకునేందుకు కొందరు మాఫియాగా మారి బాల కార్మికులను తయారు చేస్తున్నారు.బాతులు కాసేందుకు 70 వేలు చెల్లించి ఓ చిన్నారిని కొనుగోలు చేసిన యజమాని... బాల్య జీవితాన్ని బుగ్గిపాలు చేసేందుకు ప్రయత్నించగా చిన్నారి ఆక్రందనలు విని స్పందించిన గ్రామస్తులు ఈ విషయంపై నిలదీయడంతో అక్రమ వ్యవహారం దామరచర్ల మండలం, బాలాజీ నగర్ తండాలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బాలాజీ తండా పరిసర ప్రాంతాలలో ఇతర ప్రాంతాల నుండి బాతుల యజమానులు తమ మందలతో దిగారు. వారి వద్ద బాతులను మేపుతూ స్కూల్ యూనిఫాంలో ఓ చిన్నారి ఉండటం గమనించారు. మొదట వారి కుటుంబానికి చెందిన పిల్లవానిగా భావించినప్పటికీ, రెండు రోజుల క్రితం గ్రామంలోకి వచ్చిన చిన్నారి విలపిస్తూ తన తల్లిదండ్రులు డబ్బులకు తనను అమ్మేశారంటూ గ్రామస్తులకు తెలపడంతో, చిన్నారి కథనానికి చలించిన గ్రామస్తులు సదరు బాతుల మంద యజమానిని నిలదీయడంతో ఆంధ్రప్రదేశ్లోని, పల్నాడు జిల్లా వినుకొండ నుండి ఓ తల్లిదండ్రుల వద్ద 70,000 రూపాయలకు బాలుని కొనుగోలు చేశానని, ఒప్పందం ప్రకారం 40 వేలు ముందుగా చెల్లించానని వెల్లడించినట్లు సమాచారం. సదరు చిన్నారి తండ్రికి ముగ్గురు భార్యలు ఉన్నారని పిల్లల్ని కని అమ్ముకోవడమే వారి పనిగా ఉందని, ఇప్పటికే దాదాపు 15 మంది చిన్నారులను హ్యూమన్ ట్రాకింగ్ మాఫియా ముఠా సభ్యులకు వారిని విక్రయించారని, ఆ చిన్నారుల చేత హైదరాబాదు లాంటి పట్టణాలలో బిక్షాటన చేయిస్తున్నారనే విషయం వారి ద్వారా బయటపడినట్లు గ్రామస్తుల నుండి సమాచారం. నియోజకవర్గంలో ప్రతి వేసవిలో బాతుల మందలతో కాసేవారు పెద్ద ఎత్తున అన్ని గ్రామాలలో వస్తారని, వారి వద్ద ఇదే విధంగా చిన్నారిలను కొనుగోలు చేసి కాపలాదారులుగా నియమించుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ ఘటనపై స్పందించి లోతుగా విచారణ చేసి నిజానిజాలను వెలికి తీసి, ముఠా ఆటకట్టించాలని, చిన్నారులను వెట్టి చాకిరి నుండి విముక్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# జనగణనకు సన్నాహాలు పూర్తి -- నేటి నుండి శిక్షణ తరగతులు

**భువనగిరి ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి న్యూస్)**

జిల్లాలో జనగణన ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 18 నుంచి జనగణన మొదటి దశకు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లా వ్యాప్తంగా 13 కేంద్రాలలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఏప్రిల్ 18, 20, 21 తేదీలలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. జనగణన నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు, బాధ్యతలు, సాంకేతిక అంశాలపై వారికి అవగాహన కల్పించనున్నారు. శిక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి జనగణనను పారదర్శకంగా, తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిబ్బంది కచ్చితంగా మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.



# గుజ్జ పంచాయతీ కార్యదర్శి పై డిఎల్పిఓ విచారణ

**ఇంటి టాక్స్ లు ఎస్టీవోలో జమ చేయలేదని ఆరోపణ**

**లేని ఇల్లుకు ఉన్నట్లుగా సర్టిఫికెట్ ఇచ్చినట్లు ఆరోపణ**

**మోటార్ల రిపేర్ల పేరుతో 4.70 వేల బిల్లులు కాజేసినట్లు ఆరోపణ**

సంస్థాన్ నారాయణపురం,
ఏప్రిల్ 17, ( ప్రజాజ్యోతి ) : సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ పంచాయతీ కార్యదర్శి నిధులు దుర్వినియోగం చేశాడని లేని ఇంటికి నెంబర్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపణలపై జిల్లా డిఎల్పిఓ సుధాకర్ శుక్రవారం విచారణ జరిపారు. ఏప్రిల్ 6న గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు డి ఎల్ పి ఓ కు కార్యదర్శి పై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు శుక్రవారం డిఎల్పిఓ గుజ్జ గ్రామంలో విచారణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది వేతనాలలో లెక్కలు లేవని, గత రెండు సంవత్సరాలుగా ఇంటి పన్నులు వసూలు చేసి ఎస్ టి ఓ లో జమ చేయలేదని, గ్రామంలోని నీటి మోటర్లు కాలిపోకుండానే కాలినట్లుగా 4,70,000 తీసుకున్నాడని, బోయ మల్లయ్య కు చెందిన ఇంటి స్థలంలో ఇల్లు లేకున్నా ఇల్లు ఉన్నట్లుగా పంచాయతీ కార్యదర్శి సర్టిఫికెట్ సృష్టించి ఇంటి నెంబర్ వేసి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని డి ఎల్ పి ఓ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 99 ప్రణాళికలో ప్రజలు అడిగిన సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. గత ఆరు సంవత్సరాలుగా గ్రామ సెక్రెటరీగా పనిచేస్తూ గ్రామంలో పలు అవకతవకలకు పాల్పడినాడని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ప్రజల ఫిర్యాదులను పంచాయతీ రికార్డులను పరిశీలించిన డి ఎల్ పి ఓ సుధాకర్ నివేదికను జిల్లా కలెక్టర్కు అందిస్తానని ప్రజలకు వివరించారు.



# గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అత్యంత కీలకం

నాంపల్లి, ఏప్రిల్,17(ప్రజా జ్యోతి):మండలంలోని పసునూరు అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాశీమల్ల గోవర్దన్ హాజరై మాట్లాడారు. గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం వాడకంపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన మరియు సంపూర్ణ జీవితానికి పౌష్టికాహారం తీసుకోవడం చాలా అవసరం. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు



పౌష్టికాహారం అత్యంత కీలకం. చిన్నారులకు క్రమం తప్పకుండా పోషకాహారం అందజేయాలని సూచించారు.చిరుధాన్యాలలో అధిక పోషకాలు లభిస్తాయని తెలిపారు. బిడ్డలకు ఆహారం తినిపించేటప్పుడు సెల్ ఫోన్స్, టీవీలు చూపించకుండా తల్లిదండ్రులు కబుర్లు చెబుతూ తినిపించాలన్నారు. ఆరేళ్ల లోపు పిల్లల భవిష్యత్తు చాలా ముఖ్యమన్నారు. చిరు ధాన్యాలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ మంజుల, ఉప సర్పంచ్ దండిగా ఆంజనేయులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డ అనుబంధమే బిడ్డకు బలం - ఐసీడీఎస్ సూపర్వైజర్ సరిత

చింతలపాలెం, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండలంలోని యర్రగుంట తండా గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షవాడ ఆచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ తల్లి బిడ్డల మధ్య అనుబంధాన్ని పెంపొందించడం, పిల్లలలో భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం, ఆటల ద్వారా అభ్యాస పద్ధతుల ప్రాముఖ్యతపై ఈ సందర్భంగా వివరించారు. పిల్లలకు ఆహారం తినిపించే సమయంలో వారితో మాట్లాడడం, ఇంట్లో లభ్యమయ్యే వస్తువులతో ఆడించడం ద్వారా మానసికాభివృద్ధి పెరుగుతుందని సూచించారు. తొలి ఆరేళ్లలో పిల్లల మెదడు అభివృద్ధికి సరైన ప్రేరణ, ఆటలు, సంభాషణ కీలకమని అన్నారు.



అలాగే బరువు తక్కువగా ఉండడం వల్ల కలిగే నష్టాలు, జంక్ ఫుడ్ వినియోగం కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు, ప్లాస్టిక్ వాడకం దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ నగ్మా, అంగన్వాడి టీచర్, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# చలివేంద్రం, మజ్జిగ పంపిణి ఏర్పాటు చేసిన తాజ్ బాబా అభినందనీయుడు.. డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):**

వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహార్తి తీర్చాలన్న అభిలాష మేరకు పట్టణం లోని ఎఫ్సీఐ దగ్గర ఉన్న సైకిల్ స్టోర్ యజమాని తాజ్ బాబా చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ అన్నారు. ఉన్నంతలో సంపాదించిన దాంట్లో కొంత పేదవారికి సహాయం చేయాలన్న దృక్పథంతో గత కొన్ని ఏళ్లుగా సైకిల్ స్టోర్ నడుపుతూనే పేదవాళ్ళను ఆదుకోవాలన్న ఉద్దేశ్యం తో ఏర్పాటు చేయడం పలువురికి ఆదర్శం అన్నారు. జనయేత్రి పౌండేషన్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గా సేవలశీదిస్తూ, మరో పక్క రంజాన్ కిట్లు అందజేయడం, ఆపదలో వున్న వారికి ఆపన్న హస్తం అందించడం, రక్త దానం చేయడం వంటి ,సేవా కార్యక్రమాలు చేపడుతున్న తాజ్ బాబా ను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని కోరారు. జనయేత్రి వ్యవస్థపాక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ జనయేత్రి నల్లగొండ జిల్లా కమిటీని సమర్ధవంతంగా నడిపిస్తూనే వ్యక్తిగతంగా కూడా ఫౌండేషన్ పేరు మీద కార్యక్రమాలు చేపడుతున్న తాజ్ బాబా సేవలు స్ఫూర్తి ధాయకం అని, తమ సంస్థ కు గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు తాజ్ బాబా



సేవలను కొనియాడారు.

మున్సిపల్ కౌన్సిలర్లు జావిద్ భాయ్, రమావత్ రమేష్. ఆలగడప గిరి. ఆడావత్ చక్రి,అవుట శ్రీనివాస్, బంటు శీను మరియు ,క్రైరేలి స్కూల్ కరస్పాండెంట్ అహ్మద్ , జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, జనయేత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరాజు యాదగిరి,పోగుల సందీప్, జనయేత్రి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ జరీనా బేగం,అర్షద్,షాహిర్,రఫి,రోహిత్, పురం వెంకన్న, వారణాసి సైదులు, తాళ్ల రమేష్, గిరి,సందీప్, వషీమ్, గౌస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నూతనకల్.. ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అలుగునూరు దిర్శన పెల్లి లింగంపల్లి ఎర్ర పహాడ్ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు ధాన్యం కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రైతులు తీసుకొచ్చే ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తామని వివరించారు.రైతులు కష్టపడి తాము



పండించినటువంటి పంటను దళారుల చేత మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలన్నారు.ఏ గ్రేడ్ ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు పొందాలన్నారు.రబి ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడితే నగదు బహుమతి ఇస్తాం..! - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):**

అనుకోని ప్రమాదంలో, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడిన వారికి రహవీర్ పథకం ద్వారా నగదు బహుమతి అందిస్తామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో జరిగిన అరైవ్ -అలైవ్ కార్యక్రమంలో రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు ఆపదలో ఉన్న సాటి వ్యక్తులను నిర్లక్ష్యంతో వదిలివేయకుండా, మానవత్వంతో స్పందించి వారి ప్రాణాలను కాపాడేందుకు సహాయం చేసిన వారికి నగదు బహుమతి ప్రోత్సాహంగా అందిస్తామన్నారు. మొదసారి చేసిన వారికి 25 వేలు, రెండవసారీ చేస్తే 50వేలు, మూడోసారి సహాయం చేసి ప్రాణాలు నిలిపితే 1లక్ష రూపాయలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లా లో ఇటీవల ఓ వ్యక్తికి బహుమతి అందించడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరు స్పందించాలని కోరారు.



# అమావాస్య అల్పాహారము వితరణ



**ఆలేరు ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక శైవ క్షేత్రం శ్రీ సోమేశ్వర ఆలయంలో ఐవిఎఫ్ యువజన విభాగం జిల్లా నాయకులు బచ్చు మణికంఠ పూజలు నిర్వహించి వారి తండ్రి జ్ఞాపకార్థంగా అల్పాహారము అల్పాహారము వితరణ అందించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దుటూరు రమేష్, పడకండి సందీప్, తోట ప్రశాంత్, బెల్దు సంతోష్, మిర్యాల ఉమా మహేష్ ,దిడిగం అంజయ్య, కస్తూరి అంజయ్య, వెంకటేష్ వీరయ్య శ్రావణ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

**త్రిపురారం, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి ) మండల**



కేంద్రానికి చెందినటువంటి బైరం పెద్ద బిక్షం నిన్న జరిగినటువంటి రోడ్డు యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది. వారి భౌతిక కాయనికి మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస రెడ్డి గారు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట 1వ వార్డు మెంబర్ చింతకాయల యాదయ్య, 2వ వార్డ్ మెంబర్ రావులపార్వతమ్మ, జార్జి రవి,శ్రీనివాస్, డాల్ నరసింహ, డాల్ రామకృష్ణ, బైరం శోభన్ బాబు, చింతకుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 22 నుంచి అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

నాంపల్లి, ఏప్రిల్, 17 (ప్రజా జ్యోతి):మండలంలోని దామెర గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 22, 23న వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ దామెర శోభ సహదేవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22న స్వామివారికి హోమం, ప్రత్యేక పూజలు, 23న రథోత్సవం జరుగుతాయి. ఇట్టి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధికి దాతలు విరాళాలు అందజేయవచ్చని సర్పంచ్ ,పూజారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



# తేజస్వి సూర్య బొమ్మ దహనం

## తెలంగాణ పై విషం చిమ్ముతున్న బీజేపీ.. డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**నల్లగొండ టౌన్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి )**

నిన్న పార్లమెంట్లో కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటు ను పాకిస్తాన్ విభజనతో పోల్చాడాని నిరసిస్తూ, నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేశారు. నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ వద్ద కాంగ్రెస్ నేతలు నల్ల రిబ్బన్లతో నిరసన చేపట్టి అనంతరం తేజస్వి సూర్య దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ.. ఆనాడు యు. పి.ఏ చైర్మన్ సోనియా గాంధీ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని 60 సంవత్సరాల కలను సాకారం చేసి ప్రజాసామ్య పై గౌరవం పెంచిన దేవత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నష్టం పోయిన ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన మానవత వాది అని ఆయన కొనియాడారు.నేడు బీజేపీ తెలంగాణ పై విషం చిమ్ముతుందని అనేక మంది బలిదానాలు,పోరాటాలు, త్యాగాలను అవహేళన చేస్తున్న బిజెపి తెలంగాణలో భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్ విభజనపై సీఎం రేవంత్ రెడ్డి లేవనెత్తిన వాటిపై సమాధానాలు చెప్పలేక మోడీ, అమిత్ షా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ భారతదేశం పై బిజెపి చూపిస్తున్న సవతి తల్లి ప్రేమపై రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని అన్నారు. మహిళా బిల్లు ముసుగులో బిజెపి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ చర్చను పక్కతోవ పట్టిస్తుందన్నారు. తెలంగాణ గడ్డ పై పుట్టిన బీజేపీ నేతలు నోరు మెదపటం లేదని వారు తెలంగాణ ద్రోహులన్నారు. తెలంగాణలో బిజెపి గద్దెలు కూలుతాయని హెచ్చరించారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మోదీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎండి ముంతాజ్ అలీ,పేరిక వెంకటేశ్వర్లు,జిల్లాపల్లి పరమేశ్,నోముల జనార్ధన్,కోమటిరెడ్డి అంజి రెడ్డి,చింతమల్ల వెంకటయ్య,వేముల గోపీనాథ్,పగుళ్ళ రాజు,చర్లపల్లి గౌతమ్,మేకల సాగర్ రెడ్డి,అంబల హరీష్,పల్లా రవి తేజ, కాటం వెంకన్న , బోడ అరుణ్, ఇందనూరి శ్రీను,పేరిక అంజయ్య,ఈధ శేఖర్, ఎండీ అజీజ్, ఎండీ ఫిరోజ్,వినీత్, సన్నీ, కౌశిక్,జశ్వంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో దళితులకు అవకాశం కల్పించాలి...! - దళిత సంఘాల నాయకులు

**దామరచర్ల, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండల కేంద్రంలో దళితులకు జరుగుతున్న అన్యాయం పై దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దామరచర్ల మండల నామినేట్ పదవిలో దళితులకు ఈ రోజుకి ఎలాంటి పదవులు దక్కలేదన్నారు. స్వాతంత్రం వచ్చి నేటికీ 76 సంవత్సరాలు అయితున్నప్పటికీ దళితులకు అన్యాయం జరుగుతూనే ఉంటుంది దళితుల పక్ష పాతి అయినా కాంగ్రెస్ పార్టీ లో కూడా ఎలాంటి నామినేట్ పదవులు గాని, రాజ్యాంగ పదవులు గాని కేటాయించకపోవడం బాధాకరమన్నారు.దామరచర్ల మండలం ఏర్పడి సుమారు 40 సంవత్సరాలు దాటినప్పటికీ ఇప్పటికీ అంటే ఈరోజు వరకు ఎస్సీలమైన తమకు నామినేట్ పదవిలో గాని, రాజ్యాంగ పదవిలో గాని కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. అన్నిటిలో అగ్రవర్ణాలేకే ప్రాధాన్యత దక్కుతుందని, జనాభాలో 18 శాతం ఉన్న దళితులకు పదవులు రాలేదన్నారు. అన్ని పదవులలో రాజ్యాంగపరంగా దక్కవలసిన పదవులు మాకు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఎంపీపీ,జడ్పిటిసి పదవుల్లో తప్పనిసరిగా కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ, ఎంపీ , మరియు పార్టీ అధిష్టానం కూడ ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నదని, నేటికీ పార్టీని నమ్ముకుని పార్టీ జెండా మోస్తూ అధిష్టానం సూచన మేరకు వారు ఏ పిలుపు ఇచ్చిన గాని అన్నిట్లో మేము భాగస్వాములై పార్టీ అభివృద్ధికి పార్టీ గెలుపుకి తాము తోడుపడుతున్నామని నిజమైన కాంగ్రెస్ వాదులమైన తమకు తప్పనిసరిగా నామినేట్ పదవులలో అవకాశం కల్పించాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే ఎస్సీలకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారికి ఎస్టీ, బిసి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు కొమ్ము దాసు, ఆకారపు గోపాల్, భైరం నర్సయ్య , మహంకాళి రాజేష్, సందాల శంభయ్య, తాళ్లపల్లి విజయ్, పోలేపల్లి ఉదయ్ , వట్టపు ఉదయ్, బీసీ సంఘం నాయకులు పగిడి జీడయ్య యాదవ్ అల్లం నాగరాజు, ఎస్కే గాలిబ్,బలుగూరి విజయ్ కుమార్ కలకొండ హరీష్, కోట రాజు, ఎర్ర మాద కుమార్, మంజుల శ్రీకాంత్, చిలుకూరు అశోక్, సతీష్ కుమార్, కోట చంద్రబాబు,కుక్కల గోపి, కొమ్ము సాయి, తాళ్లపల్లి దావీదు, తదితరులు పాల్గొన్నారు.



# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నిడమానూరు ,ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నిడమానూరు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన



డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు. అదేవిధంగా పిఆర్ సి కమిషన్ నివేదిక తెప్పించి... జూన్ 02 లోపు అమలు చేయాలి . పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి... ఉద్యోగం , పెన్షన్లు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిడమానూరు మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి లావూరి వెంకన్న , ప్రధానోపాధ్యాయుడు డి.గౌతమ్ ,పాంపాటి శ్రీనివాసులు, గుండ్ల కోటయ్య, కొమరరాజు సైదులు,ఎల్. అంజయ్య, ఎంఎస్ఆర్ గౌతం, రామారావు, శివప్రసాద్, కర్నాటి శ్రీను కుమారు, రామ్మోహన్, విజయలక్ష్మి, జ్యోతి, ఝాన్సీ, పుష్పలత, పూర్ణిమ, స్వాతి , ఎంపిడివో కార్యాలయా సిబ్బంది, తహశీల్దార్ ఆఫీస్ సిబ్బంది డిటి, కంప్యూటర్ ఆపరేటర్లు,భూభారతి ఆపరేటర్ లు , పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితే భయం వద్దు సిపిఆర్ తో ప్రాణం రక్షిద్దాం

నాగార్జునసాగర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి

రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పైలాన్ కాలనీలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద వాహనదారులకు మరియు స్థానిక ప్రజలకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఎలా కాపాడాలనే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ ఎస్ఐ ముత్తయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కమల నెహ్రూ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జయంత్ మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు,గుండెపోటు వచ్చినప్పుడు లేదా నీటిలో మునిగినప్పుడు మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమని,ఆ సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తినప్పుడు వైద్య సహాయం అందేలోపు గుండెపై ఒత్తిడి కలిగించే విధానాన్నివివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పెట్రోల్ బంక్ యాజమాన్యం,భారీ సంఖ్యలో వాహనదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు




# కంచనపల్లి పిఏస్ సి ఎస్ సెంటర్ ను పరిశీలించిన - ఆర్డిఓ అశోక్ రెడ్డి

**ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది ఉండొద్దు..**

**ఎటువంటి సమస్యలు ఉన్న రైతులతో కలిసి పరిష్కరించుకోవాలి..**

నల్గొండ రూరల్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)



యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా కంచనపల్లి పిఏసిఎస్ సి సెంటర్ ను శుక్రవారం నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చెశారు. కొనుగోలు ఏర్పడుతున్న సమస్యలను సెంటర్ నిర్వహికులు కంచర్ల భాస్కర్ రెడ్డి నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలులో వేగవంతం చేయాలని అన్నారు.అదే విదంగా వ్యవసాయ శాఖ అధికారి (ఏఈఓ ) శిల్ప తో మాట్లాడుతూ.. రైతులకు పాడి విక్రయంలో ఎటువంటి సమస్యలు ఉన్న త్వరగా పరిష్కరించుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో దాన్యం సేకరించాలని నిర్వాహకులకు, మిల్లర్లకు సూచించారు. సెంటర్ వద్ద మౌలిక వసతులు మంచినీరు రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. దాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బంది ఉండదని కేంద్రంలోని ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచన పల్లి గ్రామ ఉప సర్పంచ్,మర్రి కిష్ట, రైతులు గూడురు యాదవ రెడ్డి, సప్పిడి వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి, నవీన్,సైదులు పురుషోత్తం రెడ్డి , కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# మాధవరం గ్రామంలో సెల్ టవర్ నిర్మాణంపై ఉద్రిక్తత..





**అనుమతులు లేకుండా ఎయిర్టెల్ టవర్ నిర్మాణం..**

**ఉరిపాశాలతో గ్రామస్తుల నిరసన..**

శాలిగౌరారం ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి )

నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం మాధవరం గ్రామంలో ఎయిర్టెల్ సంస్థ అనుమతులు లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్టడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు ఉరిపాశాలతో ధర్నాకు దిగుతూ తమ నిరసనను వ్యక్తపరిచారు. జనావాసాల మధ్య టవర్ నిర్మాణం వల్ల రేడియేషన్ ప్రభావం ఏర్పడి ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ నిర్మాణాన్ని నిలిపివేసి గ్రామం చివర ప్రాంతంలో టవర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ నిర్మాణంపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోటకూరి పరుశు రాం. టిఆర్ఎస్ కార్మిక విభాగ మండల అధ్యక్షుడు మామిడి రమేష్, తోటకూర వంశీ కట్ట ప్రవీణ్ కరుణ, మామిడి రాజశేఖర్, దాసరి జానమ్మ తీగల గోపి దాసరి మధు తీగల యశోద కందుకూరు వెంకన్న కందుకూరు శ్రీనాథ్ మేడిపల్లి రమేష్ .వార్డ్ మెంబర్లు. గ్రామ మహిళలు పాల్గొన్నారు

# బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పెన్ పహాడ్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు భాగస్వాములు కావాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ బాధ్యులు వగ్గు సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మస్జీద్ - ఏ - బిలాల్ లో అక్షయ తృతీయ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 పై ఖాజాలకు ,ముస్లిం పెద్దలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలు వ్యతిరేకిద్దాం బాలికల హక్కులను కాపాడుదాం అని ముస్లిం మత పెద్దలతో సోమన్న ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట ప్రకారం నేరమని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయి 21 సంవత్సరాల లోపు పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం నేరమని బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే ప్రోత్సహించిన వారికి, వివాహంలో పాల్గొన్న వారికి చట్టప్రకార శిక్షలు తప్పవని తెలిపారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఇమామ్ మౌలానా సాదత్ హుస్సేన్ కాస్మి, మత పెద్దలు షేక్ లతీఫ్, చాంద్ , షేక్ సైదులు, షేక్ గులాం,రహీమ్, అల్లి సాబ్, షేక్ సయ్యద్ , జానీ, బికం,ఖాదర్, జమాల్, తదితరులు పాల్గొన్నారు.



# సీఐ వెంకట్ రెడ్డి క్లియర్ కట్ వార్నింగ్ ఇసుక అక్రమాలకు చెక్



**దేవరకొండ,ఏప్రిల్ 17, (ప్రజా జ్యోతి):**

దేవరకొండ ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఐ వెంకట్ రెడ్డి గ్రామస్థులతో సమావేశమై స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం మండలంలోని తాటికోల్ గ్రామంలో ట్రాక్టర్ యజమానులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతు అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా నిషేధమని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అక్రమంగా ఇసుక రవాణా చేసి చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.గ్రామస్థులు కూడా పోలీసులకు సహకరించి ఇలాంటి కార్యకలాపాలను అడ్డుకోవాలని కోరారు.ఇకపై దేవరకొండ పరిధిలో ఇసుక దందా కొనసాగితే కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకట్ రెడ్డి గట్టిగా హెచ్చరించారు.

# గాయని మంగ్లీ పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం గిరిజన శక్తి మండల అధ్యక్షుడు ఈశ్వర్ నాయక్

**మఠంపల్లి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

ప్రముఖ గాయని మంగ్లీ పై సంబంధం లేని కేసులలో ఇరికించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆమె పరువు ప్రతిష్టలను భంగాపరిచేటువంటి కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామని మఠంపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో గిరిజన శక్తి మండల అధ్యక్షుడు బానోతు ఈశ్వర్ నాయక్ తెలిపారు.ఎక్కువ ప్రజలకు అధిక వడ్డీ ఆశ చూపిస్తూ కోట్లాది రూపాయలు వసూలు చేసిన సూత్రధారులైన రమావత్ మధు హేమ కాంత్ రెడ్డి వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులను న్యాయం చేయాలని కోరడం జరిగింది ఒక మారుమూల తండా నుంచి అంతర్జాతీయ స్థాయికి పేరు ప్రాముఖ్యతలు పొందిన మంగ్లీ పై నిరాదనమైన ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి వెంటనే మానుకోవాలి తెలియజేయడం జరిగింది బాధితుల పక్షాన పోరాటానికి వారి న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటామని తప్పు చేసిన వారు ఎంత పెద్దవారు అయినా శిక్షించాలని గిరిజన శక్తి తరపున వారు డిమాండ్ చేశారు.



# పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు

## నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఐలయ్య



నాగార్జునసాగర్ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి

పాలిటెక్నిక్ విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య పేర్కొన్నారు.పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సులు సువర్ణావకాశమని,దీని ద్వారా అతి తక్కువ కాలంలోనే ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో స్థిరపడవచ్చని ఆయన తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అడ్మిషన్ల వివరాలను వెల్లడించారు,ఈ విద్యా సంవత్సరం నుండి పాత కోర్సులతో పాటు కొత్తగా అత్యాధునిక కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన వివరించారు,సివిల్ ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్,కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్,అడ్వాన్స్ మ్యానుఫ్యాక్చ రింగ్ టెక్నాలజీ,కోర్సులు ఉన్నట్టు వెల్లడించారు,దరఖాస్తుకు చివరి తేదీ, ఏప్రిల్ 20,2026.లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు అలాగే నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతన ల్యాబ్‌లు,విశాలమైన క్రీడా మైదానం,విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, తాగునీరు వంటి సదుపాయాలు ఉన్నాయని ప్రిన్సిపాల్ వివరించారు.ఆసక్తి గల విద్యార్థులు వెంటనే షషష.పాలీసెట్.

ంవీక్.వశ్రీఝఅస్త్రుఝఅఝ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఐలయ్య కోరారు.

# చేనేత కార్మికులకు ఉచిత వైద్య శిబిరం -- 192 మందికి సేవలు



ఆత్మకూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి న్యూస్)

ఆత్మకూర్ మండల కేంద్రంలో చేనేత కార్మికుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 192 మంది చేనేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలు పొందారు.

ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని సర్పంచ్ బీసు ధనలక్ష్మి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై సేవలను పరిశీలించారు. చేనేత కార్మికులు ఎక్కువసేపు ఒకే భంగిమలో పని చేయడం వల్ల వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, అలాగే బీపీ, డయాబెటిస్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కొంతమందిని మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, వైద్యులు, హ్యాండ్లూమ్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**టీఎన్జీవో టి.జి. ఈ. జేఏసీ జిల్లా చైర్మెన్ నాగిళ్ల మురళి**

**కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టీఎన్జీవో ఉద్యోగుల నిరసన..**

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టి.జి. ఈ. జేఏసీ జిల్లా చైర్మెన్ నాగిళ్ల మురళి, కన్వీనర్ బి యాదయ్య, స్టేట్ సెక్రటరీ సుంకరి భిక్షం గౌడ్, జాయింట్ సెక్రటరీ అంజిరెడ్డి లు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీజీ జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు

ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలోని 15 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 4 ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈనాటికి ఉద్యోగ విరమణ చేసిన 206 ఉద్యోగ ఉపాధ్యాయుల్లో తమ బెనిఫిట్స్ అందక మరణించారని ఇది ఉద్యోగులకు ఎంతో మనోవేదన కలుగజేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సి కమిషన్ రిపోర్ట్ తెప్పించి జూన్ 2 లోపు అమలు చేయాలని పి.ఆర్.సి కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లో పొడిగించొద్దన్నారు.

ప్రభుత్వం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ, రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయని తెలిపారు. ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.13000 కోట్లను వెంటనే ఏక మొత్తంగా విడుదల చేయాలన్నారు.రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం ను పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీఎన్జీవో జె. శేఖర్ రెడ్డి, యాకుబ్ నాయక్, కాలం నారాయణరెడ్డి, నర్రా శేఖర్ రెడ్డి, చేపూరి నరసింహ చారి, నిమ్మనగోటి జనార్ధన్, మేకల జాన్ రెడ్డి, యడ్ల సైదులు, తరాల పరమేష్, ఎస్ ఆంజనేయులు, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, సిహెచ్ లింగయ్య, కే మనోజ్ ప్రదీప్, ఏ లక్ష్మయ్య, వంగూరు విజయ కృష్ణ, బి సైదులు నాయక్, బి రవి నాయక్, డి ఐ రాజు, రణదీవే తదితరులు పాల్గొన్నారు.

